అలంకరించుకునే ఆత్మలకి, బాప్‌దాదాకి సమీప మరియు సమాన రత్నాలకు, దూరంగా ఉన్నా లేక సమీపంగా ఉన్నా కానీ హోలీ హంసలందరికీ, బాప్‌దాదా అవినాశి హోలీ జరుపుకునే శుభాకాంక్షలు ఇస్తున్నారు. వెనువెంట లవలీన పిల్లలందరికీ స్నేహం యొక్క జవాబుగా ప్రియస్మృతులు మరియు సర్వ శ్రేష్ఠ ఆత్మలకు నమస్తే.

## చైతన్యపుష్పాలలో రంగు, రూపం, సువాసనకి ఆధారం.... 12-3-82

తోటమాలి అయిన శివబాబా తన యొక్క చైతన్య పుష్పాలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాబా తన చైతన్య పూలతోటలో వెరైటీ పుష్పాలను చూస్తున్నారు. ఇటువంటి ఆత్మిక పూలతోట బాప్‌దాదాకి కూడా కల్పమంతటిలో ఒకేసారి లభిస్తుంది. ఇటువంటి తోట మరియు ఆత్మిక సువాసన కల్గిన పూల యొక్క మెరుపు ఇక ఏ సమయంలోనూ లభించదు. ఎంత ప్రసిద్ధి చెందిన తోట అయినా కానీ ఈ తోట ముందు ఆ తోట ఏమనిపిస్తుంది? ఇది వజ్రతుల్యం, అది గుడ్డిగవ్వతో సమానం. ఇటువంటి చైతన్య ఈశ్వరీయ పూలతోటలోని ఆత్మిక పుష్పాన్ని నేను అనే నషా ఉంటుందా? ఎలాగైతే బాప్‌దాదా ప్రతి ఒక్క పుష్పం యొక్క రంగు, రూపం, సువాసన మూడింటినీ చూస్తున్నారో అదేవిధంగా మీ రంగు, రూపం, సువాసన గురించి తెలుసా?

రంగుకి ఆధారం - జ్ఞానం అనే సబ్జక్టు. ఎంతెంత జ్ఞాన స్వరూపంగా ఉంటారో అంత ఆకర్షణీయ రంగు కలిగి ఉంటారు. స్థూల పుష్పాల రంగు చూస్తారు కదా! రకరకాల రంగులు ఉంటాయి కానీ కొన్ని రంగులు విశేషంగా దూరం నుండే ఆకర్షించుకుంటాయి. వాటిని చూడగానే ఆ పూలు ఎంత అందంగా ఉన్నాయో అనే మాట వస్తుంది. వాటిని అలాగే సదా చూస్తూ ఉండాలి అని మనస్సుకి అనిపిస్తుంది. అదేవిధంగా జ్ఞానం అనే రంగుతో రంగరించబడిన పుష్పాలు ఇంకెంత అందంగా ఉంటాయి? రూపం మరియు సువాసనకి ఆధారం - స్మృతి మరియు దివ్య గుణాలు. కేవలం రంగు ఉండి రూపం లేకపోతే ఆకర్షణ ఉండదు. రంగు, రూపం ఉండి సువాసన లేకపోయినా ఆకర్షించవు. ఇది నకిలీ పుష్పం, ఇది అసలు పుష్పం అంటారు. కేవలం రంగు, రూపం కలిగిన పుష్పాలు అలంకరణకి (డెకరేషన్) ఎక్కువ ఉపయోగపడతాయి. కానీ సువాసన కల్గిన పుష్పాలను మనుష్యులు తమ వద్ద ఉంచుకుంటారు. సువాసన కల్గిన పుష్పాలు స్వతహాగానే సదా సేవాధారి స్వరూపంగా ఉంటారు. మిమ్మల్ని మీరు అడగండి -నేను ఏ రకం పుష్పాన్ని? ఎక్కడ ఉన్నా కానీ మీ ద్వారా స్వతహాగా సేవ జరుగుతూ ఉంటుంది అంటే ఆత్మిక వాయుమండలాన్ని తయారు చేయడానికి నిమిత్తం అయ్యారు. సమీపానికి లేదా సంప్రదింపుల్లోకి రాగానే సువాసన అనుభవం అవుతుందా లేక దూరం నుండే సువాసన వెదజల్లగలుగుతున్నారా? కేవలం జ్ఞానం విన్నారు, యోగం చేసుకునే అభ్యాసిగా అయ్యారు కానీ జ్ఞాన స్వరూపం లేదా యోగి జీవితం లేదా దివ్యగుణమూర్తిగా కాలేదంటే కేవలం అలంకరణకి పనికివచ్చే పుష్పాలు అంటే ప్రజలుగా అవుతారు. రాజుకి ప్రజలే అలంకరణ కదా! ఈశ్వరుని పూలతోటలోని పుష్పంగా అయితే అయ్యారు కానీ ఎటువంటి పుష్పంగా అయ్యారో మిమ్మల్ని మీరు పరిశీలించుకోవాలి.


Created by Universal Document Converter

తోట ఒకటే, తోటమాలి ఒక్కరే కానీ పుష్పాలు రకరకాలు. డబల్ విదేశీయులు మిమ్మల్ని మీరు ఏమని భావిస్తున్నారు? రాజ్యాధికారులేనా? లేక రాజ్యం చేసే వారిని చూసేవారా? ఈరోజు బాప్‌దాదా తోటలో కలుసుకునేటందుకు వచ్చారు. అందరి మనస్సులో బాబాతో ఆత్మిక సంభాషణ చేయాలనే సంకల్పం ఉంటుంది. అందువలన ఈరోజు ఆత్మిక సంభాషణ చేయడానికి వచ్చారు. విశేషంగా రెండు గ్రూపులు ఉన్నాయి కదా! బాప్‌దాదాకి అయితే దేశ - విదేశాలు రెండు వైపుల పిల్లలు అతి ప్రియమైనవారు. కర్ణాటక వారు మరియు డబల్ విదేశీయులు కూడా సదా సంతోషంలో నాట్యం చేస్తున్నారు. మధువనానికి రావటంతోనే అందరూ మాయాజీత్‌గా అయ్యే అనుభవీగా అయిపోయారు. లేదా మధువనంలో కూడా మాయ వస్తుందా? మాయాజీత్ స్థితి యొక్క అనుభవం చేసుకునేటందుకే మధువనం వస్తారు కదా! అందువలన ఇక్కడ మాయ యుద్ధం చేయదు కానీ ఓడిపోయి వెళ్ళిపోతుంది. ఎందుకంటే విశేషంగా మీ సంపాదన చేసుకోవడానికి మధువనం వస్తారు కదా! డబల్ విదేశీయులు డబల్ లాక్ వేసుకోవాలి.

మధువనానికి వచ్చి విశేషంగా మీలో ఏ విశేషతను ధారణ చేస్తారు? (బాబా విదేశీయులని మరియు కర్ణాటక వారిని ప్రశ్నిస్తున్నారు) సహజ యోగిగా అయ్యే విశేషతను చూసారు. ఇంకా ఏమి చూసారు? ప్రేమ కూడా లభించింది, శాంతి కూడా లభించింది, జ్ఞానం కూడా లభించింది. అన్నీ లభించాయి కదా! ఎంతగా స్వయానికి ప్రాప్తిస్తాయో అలా ప్రాప్తి పొందిన వారు సేవ చేయకుండా ఉండలేరు. అందువలన ప్రాప్తి స్వరూపుల నుండి సేవా స్వరూపులుగా స్వతహాగానే అవుతారు.

కర్ణాటక వారు కూడా చాలా మంచిగా వృద్ధి చేసారు. విదేశాలలో కూడా మంచిగా వృద్ధి జరిగింది. విదేశాలలో సేవాకేంద్రాలు మరియు సేవాధారులు కూడా మంచిగా వచ్చారు. పిల్లల ధైర్యం, ఉత్సాహ ఉల్లాసాలను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. దేశంలో లేదా విదేశంలోనైనా పిల్లల్లో సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలను చూసి బాబా సంతోషిస్తున్నారు. మంచిది! ఎవరైతే సేవాకేంద్రాల్లో ఉంటున్నారో లేదా సేవలో ఉపస్థితులై ఉంటున్నారో వారందరూ అమృతవేళ శక్తిశాలిగా ఉంటున్నారా? ఈ గ్రూపు చాలా మంచి గ్రూపు. కానీ మంచి మంచి పిల్లలను మాయ కూడా మంచిగా చూస్తూ ఉంటుంది. వారు మాయకి కూడా మంచిగా అనిపిస్తారు. అందువలన మాయాజీత్‌గా అవ్వాలి. ఎందుకంటే నిమిత్త ఆత్మలు కదా! అందువలన విశేష ధ్యాస ఉండాలి. **నిమిత్త ఆత్మలు ఎంత శక్తిశాలిగా ఉంటారో అంతగా వాయుమండలాన్ని శక్తిశాలిగా చేయగలరు. లేకపోతే వాయుమండలం బలహీనం అయిపోతుంది. చాలా సమస్యలు వస్తాయి. శక్తిశాలి వాయుమండలం వలన స్వయం విఘ్నవినాశకులుగా ఉంటారు మరియు ఇతరుల విఘ్న వినాశనానికి నిమిత్తం అవుతారు.** ఎలాగైతే సూర్యుడు స్వయం ప్రకాశమయంగా ఉంటూ అంధకారాన్ని సమాప్తి చేసి ఇతరులకి ప్రకాశాన్ని ఇస్తాడు మరియు చెత్తను భస్మం చేస్తాడు, అదేవిధంగా నిమిత్త ఆత్మలైన మీరు శక్తిస్వరూపంగా, విఘ్న వినాశకస్థితిలో స్థితులయ్యేటందుకు ధ్యాస పెట్టండి. కేవలం స్వయం కొరకే కాదు. ఇతరులను కూడా విఘ్న వినాశకులుగా చేయగలిగే స్టాకుని జమ చేసుకోండి. అయితే ఈ గ్రూప్‌లో మెజారిటీ మాస్టర్ జ్ఞాన సూర్యులు. స్వయం ప్రకాశ స్వరూపులు మరియు ఇతరుల యొక్క అంధకారాన్ని కూడా తొలగించాలి. మంచిది! సదా సర్వ విశేషతలతో సంపన్నంగా ఉండే విశేషాత్మలతో సదా స్వయం యొక్క స్వరూపం


Created by Universal Document Converter

ద్వారా సేవకి నిమిత్తం అయ్యే సేవాధారి ఆత్మలకు, సదా రంగు, రూపం, సువాసన కలిగిన పుష్పాలకు తోటమాలి అయిన బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

మిమ్మల్ని డబల్ సేవ (ఈశ్వరీయ సేవతో పాటు ఉద్యోగం) చేయమని ఎందుకు చెప్తారు బాబా? అని డబల్ విదేశీయుల ప్రశ్నకు సమాధానం చెప్తూ బాప్‌దాదా మాట్లాడుతున్నారు–

సమయం తక్కువగా ఉంది కానీ చాలా ప్రాప్తిని తయారు చేసుకోవాలి. అందువలన తనువుని ఉపయోగించాలి, మనస్సు మరియు ధనాన్ని కూడా ఉపయోగించాలి. అందువలన మూడు విధాలుగా సేవ చేయవలసి ఉంటుంది. ఇలా చేయటం ద్వారా మీకు కొంచెం సమయంలోనే మూడు రకాలుగా ప్రాప్తి జమ అవుతుంది. ఎందుకంటే ధనానికి కూడా మార్కులు ఉంటాయి. ఆ మార్కులు జమచేసుకోవటం ద్వారా నెంబర్ ముందుకు వెళుతుంది. మీ ధనం ఉపయోగించండి అని మీ లాభం కోసమే చెప్పబడింది. ధనం యొక్క సబ్జక్టులో ఒకటికి పద్మాల (కోటానుకోట్ల) సంపాదన అవుతుంది. ఒకే సమయంలో అన్ని రకాలుగా లాభం లభిస్తుంటే ఎందుకు చేయకూడదు? మీకు అసలు సమయమే లేదు, ఖాళీయే లేదు, తినడానికి కూడా సమయం లేదు, అంతగా మీరు బిజీ అయిపోయినట్లు నిమిత్తమైనవారు చూస్తే వారే మిమ్మల్ని స్వతహాగానే ముక్తుల్ని చేస్తారు. కానీ, ఇంతగా బిజీ అయ్యేటంత వరకు ఇది తప్పని సరి. ఇది వ్యర్థం అవ్వదు. దీనికి కూడా మార్కులు జమ అవుతున్నాయి. బిజీ అయిపోతే డ్రామాయే మిమ్మల్ని ఆ ఉద్యోగం చేయనివ్వదు. మీరు చేయాలనుకున్నా ఏదో ఒక కారణంగా చేయలేరు. అందువలన ఇప్పుడు ఎలా నడుస్తున్నారో దానిలోనే కళ్యాణం ఉంది. మేము సమర్పణ అవ్వలేదు అని భావించకండి. బాబా డైరెక్షన్ ప్రకారం చేస్తున్నారు కనుక సమర్పణ అయినట్లే. మీ ఇష్ట ప్రకారంగా చేస్తుంటే సమర్పణ కానట్లు. దీనిలో మీ మతాన్ని అనుసరిస్తున్నారా లేదా? నేను చేయను .... ఇలా మన్మతం నుండి స్వయాన్ని సదా తేలికగా ఉంచుకోండి. నిమిత్తమైన ఆత్మలు ఏది చెపుతున్నారో దానిలో మా కళ్యాణం నిండి ఉంది అని భావించండి. ఇక దీనిలో మీరు నిశ్చింతగా ఉండండి. బహుశా నాకు పాత్ర లేదేమో, నాకు ఎందుకు చెప్పటం లేదు .... ఇలా ఎక్కువగా ఆలోచించుకుంటే అది వ్యర్థం అర్థమైందా!

## బాప్‌దాదా నుండి దేశ-విదేశాల యొక్క సమాచారం ....14-3-82

బాప్‌దాదా మాట్లాడుతున్నారు:–

ఈరోజు బాప్‌దాదా పిల్లలతో పాటు విహరించడానికి వెళ్ళారు. విశ్వం అంతా తిరిగి రావడానికి బాప్‌దాదాకి ఎంత సమయం పడుతుంది? ఎంత సమయంలో కావాలంటే అంత సమయంలో పూర్తి చేయగలరు. కావాలంటే విస్తారంగా చేయగలరు, లేదంటే సారంగా కూడా చేయగలరు. ఈరోజు డబల్ విదేశీయులని కలుసుకునే రోజు కదా! అందువలనే విహారం యొక్క సమాచారం వినిపిస్తున్నాను. విదేశంలో ఏమి చూసారు మరియు భారతదేశంలో ఏమి చూసారు?

కొంచెం సమయం ముందు, విదేశం యొక్క విశేషత యొక్క అల భారతదేశంలోకి వచ్చింది అది ఏమిటి? విదేశాలలోని వారు అల్పకాలిక సుఖసాధనాల యొక్క ఆనందంలో సదా నిమగ్నం అయి ఉండేవారు. అదే విధంగా భారతవాసీయులు కూడా విదేశీ సుఖ సాధనాలను ఎక్కువగా తమ కొరకు ఉపయోగించుకుంటున్నారు. విదేశీ సాధనాల ద్వారా అల్పకాలిక సుఖాలలో

Created by Universal Document Converter